## జాతీయ లోక్ అధాలత్ లో జగ్గంపేట సర్కిల్ లో 920 కేసులు పరిష్కారం

**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 11:** జాతీయ లోక్ అధాలత్ లో శనివారం జగ్గంపేట పోలీస్ సర్కిల్ పరిధిలో 920 కేసులు పరిష్కారం అయినట్లు జగ్గంపేట సీఐ బి. తిరుపతిరావు తెలిపారు. కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఆదేశాల మేరకు, జిల్లా ఎస్పీ (పరిపాలన శాఖ) డాక్టర్ మహంతి కిషోర్ కుమార్, పెద్దాపురం డీఎస్పీ ఏ బి జి తిలక్ స్వీయ పరిరక్షణలో జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా పెద్దాపురం సబ్ డివిజన్ పరిధిలోని జగ్గంపేట, కిర్లంపూడి మరియు గండేపల్లి పోలీస్ స్టేషన్లు సమన్వయంతో ప్రీ–లోక్ అదాలత్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. పోలీస్ స్టేషన్ల వారీగా జగ్గంపేట పోలీస్ స్టేషన్ లో 359 కేసులు (37 ప్రీ–లోక్ అదాలత్ మరియు 322 పెట్టి కేసులు), కిర్లంపూడిలో 143 కేసులు (38 ప్రీ–లోక్ అదాలత్ మరియు 105 పెట్టి కేసులు), గండేపల్లిలో 418 కేసులు (38 ప్రీ–లోక్ అదాలత్ మరియు 380 పెట్టి కేసులు) మొత్తం 103 అడ్మిషన్లు కాగా, రాజీ ద్వారా పరిష్కరించిన కేసులు 10 అన్నారు. పెట్టీ కేసులు 807తో మొత్తం 920 కేసులు పరిష్కారమయ్యాయన్నారు. ఈ సందర్భంగా సంబంధిత పోలీస్ అధికారులు, న్యాయ సేవా సంస్థ ప్రతినిధులు మరియు కేసు పక్షాలు పరస్పర అంగీకారంతో వివాదాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించేందుకు సహకరించారన్నారు. భవిష్యత్తులో కూడా రాజీకి అనుకూలమైన కేసులను ఎక్కువ సంఖ్యలో లోక్ అదాలత్‌కు పంపించి, ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించే దిశగా జగ్గంపేట సర్కిల్ పోలీసులు కృషి కొనసాగిస్తామని సీఐ తిరుపతిరావు పేర్కొన్నారు.

# పెన్ పవర్

కాకినాడ

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా

## ప్రత్తిపాడు లోక్ అదాలాత్ లో 716 కేసులు పరిస్కారం.




**కిర్లంపూడి/ప్రత్తిపాడు, పెన్ పవర్, జూలై 11**:మండల కేంద్రమైన ప్రత్తిపాడు కోర్టు ప్రాంగాణంలో ప్రత్తిపాడు మెజిస్ట్రేట్ కోర్టు జడ్జ్ , న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎల్ గోపీనాథ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ లోక్ ఆదాలత్ కార్యక్రమంలో 716 కేసులు పరిష్కారమయ్యాయి. వీటిలో 64 క్రిమినల్ కేసులు, 42 ఐపిసి కేసులు, 627 నేర ఒప్పంద కేసులు పరిష్కారమయ్యాయి. 20 క్రిమినల్ కేసుల్లో 30 లక్షల 85 వేల 716 రూపాయలు వివిధ పార్టీలకు ఇప్పించారు. వివిధ కేసుల్లో 3,14,856 రూపాయలు జరిమానా విధించారు. నాలుగు మనోవర్తి నాలుగు గృహ హింస కేసుల్లో 10 లక్షల రూపాయలు బాధితులకు ఇప్పించారు, 11 ఎక్సైజ్ కేసుల్లో 550 రూపాయలు,5 బిఎస్ఎన్ఎల్ కేసుల్లో 2622 రూపాయలు ఆయా శాఖలకు ఇప్పించారు. ఈ సందర్భంగా కక్షిదారులకు, పులిహోర దద్దోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎం శారదామణి,బెంచ్ మెంబెర్ బుగతా శివ, లోక్ కథాలత్ బాధ్యురాలు శ్రీలక్ష్మి పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియను పరిశీలించిన నియోజకవర్గ ఎన్నికల అధికారి.



**కిర్లంపూడి, పెన్ పవర్, జూలై 11:** నియోజకవర్గంలోని పత్తిపాడు మండలంలో మండల కేంద్రమైన ప్రత్తిపాడు,ఒమ్మంగి,రాచపల్లి గ్రామాల్లో శనివారం నియోజకవర్గం ఎన్నికల అధికారి ఎ శ్రీనివాసరావు సర్ ప్రక్రియ పని తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ బూత్ లెవెల్ అధికారులు సకాలంలో ప్రత్యేక ఓటర్ నమోదు సవరణ ప్రక్రియను పూర్తిచేయాలని ఆదేశించారు. ఆయన వంట తహసీల్దార్,ఎం సూర్యప్రభ,ఎన్నికల డిటి రమేష్ పలువురు సిబ్బంది ఉన్నారు.

## గరుత్మంతుని విగ్రహ నిర్మాణానికి రూ.5116ల విరాళం




**ఆలమూరు, పెన్ పవర్ జూలై 11;**ఆలమూరు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ జనార్ధన స్వామి ఆలయంలో గరుత్మంతుని విగ్రహ నిర్మాణానికి భీమవరానికి చెందిన చిలుకూరి రామకృష్ణ చౌదరి రూ.5116లు అందజేశారు. శనివారం స్వామివారిని ఆయన దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఖండవిల్లి ప్రభాకరాచార్యులు,అంగర భగవానాచార్యులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం విరాళం మొత్తాన్ని ఆలయ చైర్మన్ బైరిశెట్టి రాంబాబుకు చిలుకూరి రామకృష్ణ చౌదరి అందజేశారు. దాతను చైర్మన్ బైరిశెట్టి రాంబాబు, సభ్యులు అభినందించారు.

# కోనసీమ తిరుమల వాడపల్లిలో భక్తుల వెల్లువ..









**రెండో శనివారం స్వామివారి దర్శనానికి పోటెత్తిన వేలాది మంది భక్తులు**

**ఆత్రేయపురం పెన్ పవర్ జూలై 11:**కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం జూలై రెండో శనివారం భక్తజన సందోహంతో కిటకిటలాడింది. జిల్లాతో పాటు ఉభయ గోదావరి జిల్లాలు, కాకినాడ, విజయవాడ, విశాఖపట్నం, తెలంగాణ రాష్ట్రం తదితర ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారి చందన స్వరూపాన్ని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

వేకువజామున ఆలయ సన్నిధిలో స్వామివారి మేలుకొలుపు సేవ, సుప్రభాత సేవ, ఐశ్వర్య లక్ష్మీ హోమం, ప్రత్యేక అలంకార సేవలు, ఉత్సవాలను ఆలయ అర్చకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం తొలి హారతితో భక్తులకు దర్శనం ప్రారంభించగా, ఉదయం నుంచే క్యూలైన్లు భక్తులతో నిండిపోయాయి.

ఏడువారాల నోము చేస్తున్న భక్తులు ఆలయ మాడవీధుల్లో ఏడు ప్రదక్షిణలు చేస్తూ "గోవిందా... గోవిందా... వెంకటరమణా గోవిందా..." అనే నామస్మరణతో ఆలయ ప్రాంగణాన్ని ఆధ్యాత్మిక వాతావరణంతో నింపారు. ఆలయ తూర్పు ద్వారం వద్ద ఏర్పాటు చేసిన హుండీల్లో ఏడు కాయలు సమర్పించి తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

భక్తుల రద్దీ కారణంగా ఆలయానికి వచ్చే ప్రధాన రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ట్రాఫిక్ అంతరాయం ఏర్పడటంతో సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన అనేక మంది భక్తులు వాడపల్లి కొత్త వంతెన వద్ద నుంచే కాలినడకన ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. సాయంత్రం ఐదు గంటలు దాటినా భక్తుల రద్దీ ఏమాత్రం తగ్గకపోవడం విశేషం.ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు ట్రాఫిక్ నియంత్రణను పర్యవేక్షిస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టారు. ఆలయ ఉప కమిషనర్ నల్ల సూర్య చక్రధర్ రావు స్వయంగా క్యూలైన్లను పరిశీలించి భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలను తెలుసుకున్నారు. నిత్య అన్నదాన భవనంలో వేలాది మంది భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు.

భద్రతా పరంగా ఆత్రేయపురం ఎస్సై రాము తన సిబ్బందితో కలిసి ఆలయ పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి, ట్రాఫిక్ నియంత్రణతో పాటు భక్తుల రాకపోకలు సజావుగా జరిగేలా చర్యలు చేపట్టారు. ఆలయ అధికారులు, సిబ్బంది సమన్వయంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.




## మాజీ మంత్రి ముద్రగడ సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలి.





**–వాడపల్లి, ద్వారకా తిరుమలలో వాకర్స్ క్లబ్ సభ్యులు ప్రత్యేక పూజలు.**

**కిర్లంపూడి,పెన్ పవర్, జూలై 11:** హైదరాబాద్ సింధు ఆసుపత్రిలో చికిత్స పొందుచున్న మాజీ మంత్రి రాష్ట్ర పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యుల ముద్రగడ పద్మనాభం త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తిరిగి రావాలని కిర్లంపూడి వాకర్స్ క్లబ్ సభ్యులు ఆధ్వర్యంలో కోనసీమ జిల్లా వాడపల్లి,ఏలూరు జిల్లా ద్వారక తిరుమలలో వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కాకినాడ జిల్లా మండల కేంద్రమైన కిర్లంపూడి గ్రామం నుండి పార్టీలకు, కులమతాలకు అతీతంగా వాకర్స్ క్లబ్ సభ్యులు ఆత్రేయపురం మండలం కోనసీమ తిరుమల వాడపల్లిలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధికి, ఏలూరు జిల్లా ద్వారక తిరుమల (చిన్న తిరుపతి) శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధికి బయలుదేరి వెళ్ళి తమ అభిమాన నాయకుడు, ప్రజా శ్రేయోభిలాషి ముద్రగడ పద్మనాభం సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తిరిగి వచ్చి ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలని స్వామి వారిని వేడుకుని ఆయా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కిర్లంపూడి వాకర్స్ క్లబ్ గౌరవ అధ్యక్షులు పెంటకోట మూర్తి, అధ్యక్షులు నైదాన బాబ్జి (రఘు)కిర్లంపూడి మండలం బిజెపి అధ్యక్షులు శరకణం రాజబాబు, నక్కా అప్పలరాజు, సంగన వెంకటేశ్వరరావు, దాడి పెదబుజ్జి,గోడే శేఖర్, గోడే బుజ్జి, శరకణం తాతాజీ, దాడి కాశి, డాక్టర్ రాంబాబు, డాక్టర్ మహేష్, కరణం శీను, రాపేటి సుబ్బారావు, కురుమళ్ళ నూకరాజు, ముదిని త్రిమూర్తులు,గొంప లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

